వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

హైదరాబాద్ | సంచిక : 26 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-







తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 26 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



# న్యూ ఇండియా థీమ్

## అదిరిపోయేలా పంద్రాగస్టు వేడుకలు

- ఎర్రకోటపై జాతీయ పతాకావిష్కరణ చేయనున్న ప్రధాని
- ఆపరేషన్ సిందూర్ పేరుతో దేశవ్యాప్తంగా ఆర్మీ ప్రదర్శనలు
- ఈ వేడుకలకు 5000 మంది అతిథులకు ఆహ్వానం
- అభివృద్ధి పథంలో భారత థీమ్ తో శకటాల ప్రదర్శన

**న్యూఢిల్లీ,**

ఈ ఏడాది స్వాతంత్ర దినోత్సవం స్పెషల్ కానుంది. మొదటిసారిగా భారత సైన్యం నేవి వైమాని దళం కోస్ట్ గార్డ్, ఇతర పార మిలిటరీ విభాగాలు, వివిధ పోలీస్ దళాలు అస్సాం రైఫిల్స్ సిబ్బంది, బ్యాండ్లు దేశవ్యాప్తంగా 96 నగరాల్లో సంగీత ప్రదర్శనలు ఇవ్వబోతున్నాయి. ఈ బ్యాండ్ల సంగీతం దేశ బలం, ఐక్యతను చాటి చెప్పబోతున్నాయి. ఇక ఢిల్లీలోని ఇండియా గేట్ , కర్తవ్యా పథ్, విజయ్ చౌక్, పురాణ ఖిల నిజముద్దీన్ , న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో వంటి ఐకానిక్ ప్రదేశాలు ఈ వేడుకలతో కళకళలాడునున్నాయి

-మిగతా 2 లో



## కిష్త్వార్‌లో క్లౌడ్ బరస్ట్..

- జలవిలయానికి 46 మంది బలి..!
- 167మందిని కాపాడిన సహాయక సిబ్బంది
- వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి
- మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం

**శ్రీనగర్,**

జమ్మూకశ్మీర్ లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్‌బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండటంతో.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు- అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు

-మిగతా 2 లో

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

### సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల



- తక్షణ సహాయ చర్యలకు సింద్ధం కావాలి
- సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,**

వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు- తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు.

-మిగతా 2 లో

## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లిగంజ్ భేటీ



**హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లింగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

## పాక్ భారత్ స్ట్రాంగ్ వార్నింగ్



- పాక్ నేతలు, అధికారుల ప్రేలాపనలు..!
- తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన భారత్..!

**న్యూఢిల్లీ,**

భారత్‌పై విషం కక్కుతూ అడ్డగోలుగా మాట్లాడుతున్న పాకిస్తాన్‌కు చెందిన నేతలు, అధికారులకు భారత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఎలాంటి దుస్సాహసానికి దిగినా హానికర పరిణామాలుంటాయని విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. తప్పులు కప్పిపుచ్చుకునేందుకు,

-మిగతా 2 లో



## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

- డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం
- ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పందం

**హైదరాబాద్,**

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ- ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని

-మిగతా 2 లో



## మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కేటీఆర్, హరీష్ రావు

**హైదరాబాద్,**

వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు- దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది

-మిగతా 2 లో

# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు



- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,**

స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది

-మిగతా 2 లో

## ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ



- రాయబరేలిలో రాజీనామాచేసి పోటీ చేసే దమ్ముందా
- అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు
- అఖిలేశ్, డింపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు
- మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎంపీ రఘునందన్

**హైదరాబాద్,**

దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన

-మిగతా 2 లో

## పులివెందుల, ఒంటిమిట్ట టిడిపి కైవసం

- పులివెందుల్లో వైసిపికి డిపాజిట్ గల్లంతు
- కౌంటింగ్‌ను బారుకాట్ చేసిన వైసిపి

**కడప ప్రతినిధి**

ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానాలకు నిర్వహించిన ఉప ఎన్నికల్లో టిడిపి భారీ మెజార్టీతో విజయాన్ని సాధించింది. గురువారం మను పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. పులివెందుల స్థానానికి 7,794 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 11, 145 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. నోటా, తిరస్కరణకు గురైన ఓట్లుపోగా 7,638 ఓట్లు లెక్కించారు. టిడిపి అభ్యర్థి మారెడ్డి లతకు 6,716 ఓట్లు పడ్డాయి. వైసిపి అభ్యర్థి తుమ్మల హేమంత్ రడ్డికి

-మిగతా 2 లో

తెలుగు దేశం

# కిష్త్వార్‌లో క్లౌడ్ బరస్ట్..

(మొదటి తరువాయి)

సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. కిశ్త్వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్త మైంది.ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు- చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. కిశ్త్వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు. కిశ్త్వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు

మొదలయ్యాయని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ చోసిటీ-లో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు- చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు- చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు- అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు. రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీ-కి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు- చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్-స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు- చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

# పాక్ భారత్ స్ట్రాంగ్ వార్నింగ్

(మొదటి తరువాయి)

(మొదటి తరువాయి)

వైఫల్యాలను దాచేందుకు భారత్‌పై విషం చిమ్మడం పాకిస్తాన్‌కు అలవాటేనంటూ మంత్రిత్వశాఖ ఘాటుగా స్పందించింది. పాకిస్తాన్ యుద్ధోన్మాద, ద్వేషపూరిత వ్యాఖ్యలు కొత్తవేం కాదని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. వారి పద్ధతి ఇదేనని.. ఈ విధానంతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటారని విమర్శించారు. ఇటీవల జరిగినట్లుగా మళ్లీ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. సింధు నది జలాల అంశంపై ఇటీవల పాక్ నేతలతో పాటు సైన్యాధిపతి మునీర్ అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంపై జైస్వాల్ మాట్లాడారు. భారతదేశం వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉందని అన్నారు. భారతదేశం కాల్పుల విరమణ, బందీలను బేషరతుగా విడుదల చేయాలని.. గాజాకు నిరంతరాయంగా మానవతా సహాయం సరఫరా కోసం మద్దతు తెలుపుతుందన్నారు. రెండుదేశాల ప్రజలు, శాంతి, భద్రతతో జీవించగలిగేలా భారత్ రెండుదేశాల మధ్య సమస్యల పరిష్కారానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి హాజరువుతారా? లేదా? అన్నదానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని జైస్వాల్ తెలిపారు. ఈ నెలలో రష్యాలోని మాస్కోలో జరగనున్న ఇండియా-రష్యా ఇంటర్-గవర్నమెంటల్ కమిషన్ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పాల్గొంటారని.. వాణిజ్యం, ఆర్థిక, సాంస్కృతిక సహకారంపై చర్చిస్తారన్నారు. భారతదేశం-అమెరికా రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడం గురించి జైస్వాల్ మాట్లాడుతూ భారతదేశం-అమెరికా రక్షణ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సంబంధానికి ఒక కీలమైన స్తంభమని.. అమెరికా రక్షణ విధాన బృందం ఆగస్టు మధ్యలో ఢిల్లీకి వస్తుందని తెలిపారు. ఈ నెలలో రెండు దేశాల మధ్య 'యుధ్ అభ్యాస్' అనే సైనిక వ్యాయామం జరుగుతుందని.. అలాగే, ఈ నెలాఖరులో 2 ం 2 ఇంటర్-సెషనల్ సమావేశం కూడా ప్రతిపాదించినట్లు చెప్పారు. రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. డాలర్‌పై మాట్లాడుతూ ఈ అంశంపై ఇప్పటికే తమ వైఖరిని స్పష్టం చేశామన్నారు. డాలర్-డిమోనిటైజేషన్ భారతదేశ ఆర్థిక ఎజెండాలో భాగం కాదన్నారు. భారతదేశం-చైనా సరిహద్దుచ వాణిజ్యంపై తన వైఖరిని స్పష్టం చేసింది. ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్, హిమాచల్ ప్రదేశ్‌లోని షిప్కి లా పాస్, సిక్కింలోని నాథూ లా పాస్ వంటి వాణిజ్య పాయింట్ల ద్వారా సరిహద్దు వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించడంలో సహాయం చేయడానికి చైనా వైపు నుంచి సంప్రదింపులు కొనసాగిస్తున్నామని ఆయన వివరించారు.

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

(మొదటి తరువాయి)

నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ-, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీ-ఆర్ హితవు పలికారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన

ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2-6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టు-కుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో -0.93 శాతం ఉంటే.. జూలైలో -0.44 శాతానికి కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.

# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

(మొదటి తరువాయి)

ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి.

# న్యూ ఇండియా థీమ్

(మొదటి తరువాయి)

**అభివృద్ధి దిశగా అడుగులు**

న్యూ ఇండియా థీమ్ తో ఈసారి స్వాతంత్ర దినోత్సవాలు జరుపనుంది కేంద్ర ప్రభుత్వం, ఈ వేడుకలు నైపద్యంలో గ్రాండ్ రిహాల్సల్స్ జరిగాయి. కార్యక్రమంలో సుమారు 2,500 మంది క్యాండేట్లు, మై భారత వాలంటీర్లు న్యూ ఇండియా లోగోను తయారు చేస్తూ... అద్భుతమైన దృశ్యాన్ని సృష్టించారు..

**5000 మంది అతిథులు**

ఈసారి వేడుకలకు 5000 మందిని ప్రత్యేక అతిథులను ఆహ్వానించారు. వారిలో స్పెషల్ ఒలంపిక్స్ 2025లో పాల్గొన్న క్రీడాకారులు, అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించిన అథ్లెట్లు, ఖేలో ఇండియా పారా గేమ్స్ బంగారు పతక విజేతలు, జాతీయ తేనెటీగల పెంపకం మిషన్లో ఉత్తమ రైతులు పోటీల్లో గెలిచిన విద్యార్థులు ఉన్నారు. అంతేకాదు పరిశుద్ధ కార్మికులు, అంగన్వాడీ కార్మికులు, భాగమవుతారు. అలాగే స్వాతంత్ర దినోత్సవం ఆహ్వానకార్డులపై ఆపరేషన్ సింధూర్ లోగో తో పాటు ఇండియా పురోగతికి చిహ్నంగా ఉన్న చినబ్ వంతెన చిత్రాన్ని ముద్రించారు

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

(మొదటి తరువాయి)

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

(మొదటి తరువాయి)

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ- వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

(మొదటి తరువాయి)

మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటె-న్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరెలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు.

# పులివెందుల, ఒంటిమిట్ట టిడిపి కైవసం

(మొదటి తరువాయి)

కేవలం 683 ఓట్లు మాత్రమే లభించాయి. వైసిపి అభ్యర్థి డిపాజిట్ కూడా గల్లంతైంది. ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానానికి 20 వేల ఓట్లు పోల్‌కాగా, నోటా 29, తిరస్కరణకు గురైన 582 ఓట్లు పోగా 19,389 ఓట్లను లెక్కించారు. మొదటి రౌండులో 9,703 ఓట్ల లెక్కింపులో టిడిపి అభ్యర్థి అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డికి 6,270 ఓట్లు పడ్డాయి. వైసిపి అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డికి 3,165 ఓట్లు పోలయ్యాయి. రౌండవ రౌండ్‌లో 9,686 ఓట్లలో టిడిపికి 6,235 ఓట్లు, వైసిపికి 3,186 ఓట్లు పోలయ్యాయి. మూడు రౌండ్ల కలిపి లెక్కిస్తే టిడిపికి 12,505 ఓట్లు లభించగా వైసిపికి 6,351 ఓట్లు లభించాయి. టిడిపి అభ్యర్థి కృష్ణారెడ్డి 6,154 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గెలుపొందిన అభ్య ర్థులకు ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కౌంటింగ్‌ను వైసిపి బారుకాట్ చేసింది. ఉమ్మడి కడప జిల్లాలోని ఒంటిమిట్ట, పులివెందుల టిడిపి జడ్‌పిటిసి అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించిన నేపథ్యంలో టిడిపి శ్రేణులు బాణాసంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నాయి. పులివెందుల టిడిపి అభ్యర్థి గెలుపు పట్ల మంత్రి సవిత, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

**అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన**

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**



**నాగపూర్,ప్రజా స్వేచ్ఛ**

అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్-పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పూర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# క్షేత్రస్థాయి పరిస్థితులను విస్మరించలేం

**జమ్ముకశ్మీర్ 'రాష్ట్ర హోదా పునరుద్ధరణ' పై సుప్రీంకోర్టు**



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీం కోర్టు గురువారం విచారించింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను తప్పక పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం స్పష్టం చేసింది.పహల్గాం ఉగ్ర దాడి ఘటన ప్రాముఖ్యతను ధర్మాసనం నొక్కి చెప్పింది. రాష్ట్ర హోదా పునరుద్ధరణపై 8 వారాల్లోగా ప్రతిస్పందన తెలపాలని కేంద్రానికి నోటీస్ జారీ చేసింది. రెండు నెలల్లో రాష్ట్ర హోదా పునరుద్ధరించాలంటూ హక్కుల కార్యకర్త ఒకరు పిటిషన్ దాఖలు చేశారు.

# నేటి నుంచి వార్షిక ఫాస్టాగ్ పాస్




**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**

ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ప్రవేశపెడుతున్న రూ. 3,000 వార్షిక హైవే టోల్ పాసు శుక్రవారం నుంచి అమలులోకి రానున్నది. ఏడాదికి ఒకేసారి రూ. 3,000 చెల్లించి 200 ట్రిప్పులు హైవే టోల్ ప్లాజాలను దాటేందుకు ఉద్దేశించిన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాసుల కోసం ప్రీ-బుకింగ్ విండోను ప్రభుత్వం గురువారం ప్రారంభించింది.రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌తోపాటు ఎన్‌హెచ్‌ఐఏ, కేంద్ర రవాణా, హైవేల మంత్రిత్వశాఖ(ఎంఓఆర్‌టీహెచ్) అధికారిక వెబ్‌సైట్లలో కూడా వార్షిక పాసు యాక్టివేషన్ కోసం ప్రత్యేక లింకు అందుబాటులో ఉంది. కార్లు, జీపులు, వ్యాన్లు వంటి వాణిజ్యేతర ప్రైవేట్ వాహనాలకు మాత్రమే వార్షిక పాసు వర్తిస్తుంది.

# సూడాన్‌లో కలరా కాటుకు 40 మంది మృతి



**ఖార్టూమ్-:** సూడాన్‌లో కలరా కలకలం రేపుతోంది. గత వారంలో సూడాన్‌లోని పశ్చిమ డార్ఫర్ ప్రాంతంలో 2300కి పైగా కలరా కేసులు నమోదవగా, 40మంది మరణించారు. డాక్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ (ఎంఎస్‌ఎఫ్) గురువారం ఈ విషయాన్ని వెల్లడించింది. సూడాన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి తోడు సూడాన్ ప్రజలు పెచ్చరిల్లిన కలరాతో అత్యంత భయంకరమైన, అధ్వాన్నమైన పరిస్థితులను అనుభవిస్తున్నారని ఎంఎస్‌ఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. బాధిత ప్రాంతాల్లో కలరా వ్యాక్సిన్ వేస్తున్నారని పేర్కొంది. సూడాన్‌లోని అన్ని రాష్ట్రాల్లో 132 లోకాలిటీల వ్యాప్తంగా 99,756 కేసులు నమోదయ్యాయి. మొత్తంగా 2475 మరణాలు సంభవించాయని సూడాన్ ఆరోగ్య శాఖ వర్గాలు బుధవారం తెలిపాయి. ముఖ్యంగా నిర్వాసితులైన ప్రజలు నివసించే ప్రాంతాల్లో ఈ వ్యాధి బాగా ప్రబలుతోంది. ఆ ప్రాంతాల్లో పరిశుభ్రమైన తాగునీరు కొరవడడం, పారిశుధ్య సేవలు లేకపోవడం ఈ వ్యాధి పెచ్చరిల్లడానికి కారణమవుతున్నాయని ఆ ప్రకటన పేర్కొంది. దేశంలోజరుగుతున్న పోరు నుండి తప్పించుకునేందుకు ప్రజలు అటూ ఇటూ తిరుగుతుండడంతో కలరా కూడా చాలా వేగంగా వ్యాప్తి చెందుతోందని ఆ ప్రకటన పేర్కొంది. సూడాన్, పొరుగున గల చాద్, దక్షిణ సూడాన్‌లకు పాకుతోంది. 2023 ఏప్రిల్ నుండి సూడాన్‌లో తీవ్ర స్థాయిలో సూడాన్ సాయుధ బలగాలకు, పారామిలటరీ రాపిడ్ సపోర్ట్ బలగాలకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి.

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

**తొలంగించిన 65లక్షల పేర్లను ప్రచురించండి**

**మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి**

**19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...22 నాటికి మాకు ఇవ్వండి**

**బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ**

**ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం**



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**


ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్‌ఐఆర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

# యూపిలో మాఫియ ఆగడాలకుచెక్

**-యోగి ప్రభుత్వంపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసలు**

**-ఎమ్మెల్యే పూజాపాల్ వ్యాఖ్యలపై అఖిలేశ్ ఆగ్రహం**

**-పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ**



**లక్నో,ప్రజా స్వేచ్ఛ**

యూపీలో మాఫియా ఆగడాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ అభినందించారు. అయితే ఆమె ప్రశంసలపై ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ..ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇక వివరాల్లోకి వెళితే...తన భర్త బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ అహ్మద్‌ను సమాధి చేసిన యోగి ప్రభుత్వం, తనతోపాటు- అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందని పూజాపాల్ అన్నారు. అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై 24 గంటల పాటు- సాగిన సుదీర్ఘ చర్చలో పాల్గొన్న ఆమె.. నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రివైపే చూస్తోందన్నారు. నా భర్తను చంపింది ఎవరో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా. ఆ పోరాటంలో అలసిపోతున్న సమయంలో సీఎం యోగి నాకు న్యాయం చేశారు. నా వేదన విని న్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. రాష్ట్రం మొత్తం నేడు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో ఉందని పూజా పాల్ పేర్కొన్నారు. యూపీలో 2005లో బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పాల్‌ను వివాహం చేసుకున్న 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. నాటి ఉప ఎన్నికల్లో రాజుపాల్ చేతిలో ఓటమి పాలైన అష్రాఫ్ అహ్మద్ సోదరుడు అతీక్ సాయంతో ఈ దారుణానికి పాల్పడినట్లు- ఆరోపణలు వచ్చాయి. గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన అతీక్ అహ్మద్ గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగానూ పనిచేశాడు. అతీక్‌పై దాదాపు 100 క్రిమినల్ కేసులున్నాయి. ఆ తర్వాత వేర్వేరు కేసుల్లో అతీక్, అష్రాఫ్‌లు దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్‌లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌లను తుపాకులతో కాల్చి చంపారు. అంతకు కొన్ని గంటల ముందే అతీక్ కుమారుడు అసద్ కూడా పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అయితే మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించిన వ్యవహారం కాస్త స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ పూజా పాల్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రతి ఆరుగురు హెచ్-1బీ వీసాదారుల్లో ఒకరికి డిపోర్టేషన్ రిస్క్

**సుమారు సగం మంది భారత్‌కు తిరిగొచ్చేందుకు యత్నాలు**




**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**


అమెరికాలో ఉద్యోగాలను కోల్పోయిన హెచ్-1బీ వీసాదారుల్లో ప్రతి ఆరుగురిలో ఒకరికి లేదా వారికి తెలిసినవారికి గ్రేస్ పీరియడ్ 60 రోజులు ముగియక ముందే డిపోర్టేషన్ నోటీసు (నోటీస్ టు అపియర్, ఎన్‌టీఏ)లు అందాయి. అమెరికాలో ప్రవేశించడంపై శాశ్వత నిషేధాన్ని ఎదుర్కొనే ముప్పు వీరికి ఉంది. బ్లైండ్ అనే యాప్‌లో ఈ నెల 6న నిర్వహించిన పోల్‌లో పాల్గొన్న 1,584 మందిలో దాదాపు సగం మంది తాము భారత దేశానికి తిరిగి వెళ్లిపోతామని చెప్పారు.

అమెరికా నుంచి వెళ్లిపోవాలని బలవంతపెడితే స్వదేశానికి వెళ్లిపోతామన్నారు. ఉద్యోగం కోల్పోయిన వెంటనే అమెరికా నుంచి వెళ్లిపోవాలని ఇమిగ్రేషన్ న్యాయవాదులు సలహా ఇస్తున్నారు. లేనిపక్షంలో అమెరికా నుంచి శాశ్వతంగా బహిష్కరణకు గురయ్యే ముప్పు ఉంటుందని చెప్తున్నారు.

**తిరిగి ఇండియాకు..**

హెచ్-1బీ వీసాలపై ఉన్న ఇండియన్ ప్రొఫెషనల్స్‌లో చాలా మంది తిరిగి భారత్‌కు వెళ్లిపోవాలని భావిస్తున్నారు. బ్లైండ్ యాప్‌లో నిర్వహించిన మరొక సర్వే ప్రకారం, ఇండియన్ ప్రొఫెషనల్స్‌లో 45 శాతం మంది అమెరికాను విడిచిపెట్టవలసి వస్తే, తిరిగి భారత్‌కు వెళ్తామన్నారు. వేతనం తగ్గిపోతుందని 25 శాతం మంది, జీవన ప్రమాణాలు తగ్గిపోతాయని 24 శాతం మంది, ఉద్యోగావకాశాలు తక్కువ అని 10 శాతం మంది చెప్పారు. మళ్లీ యూఎస్ వర్క్ వీసాను ఎంపిక చేసుకుంటారా? అని అడిగినపుడు 35 శాతం మంది మాత్రమే 'ఔను' అని, 38 శాతం మంది వ్యతిరేకత వ్యక్తం చేశారు.

# ఐ ఫోన్ హ్యాక్ చేస్తే రూ.17.52 కోట్లు.. యాపిల్ కంపెనీ ప్రకటన



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

ఐఫోన్‌ను హ్యాక్ చేస్తే రూ.17.52 కోట్లు రివార్డు ఇస్తామని యాపిల్ సంస్థ ప్రకటించింది. కంపెనీ సెక్యూరిటీ బౌంటీ(బహుమతి) కార్యక్రమంలో భాగంగా తమ ఐఫోన్ సిస్టమ్స్‌ను బ్రేక్ చేసిన వారికి నగదు బహుమతులను అందిస్తామని ప్రకటించింది. భౌతికపరమైన యాక్సెస్ ద్వారా డివైస్ అటాక్ చేయగలిగితే రూ.1.31 కోట్లు, యూజర్ ఇంటరాక్షన్ ద్వారా నెట్‌వర్క్ అటాక్ చేస్తే రూ.2.18 కోట్లు అందిస్తారు.యూజర్ ఇంటరాక్షన్ లేకుండా జీరో-క్లిక్ అటాక్ లాంటి నెట్‌వర్క్ అటాక్ చేస్తే రూ.8.76 కోట్లు పొందొచ్చు. ప్రైవేట్ క్లౌడ్ కంప్యూట్ ఎన్విరాన్‌మెంట్‌లోని రిక్వెస్ట్ డాటా మీద రిమోట్ అటాక్ చేస్తే ఇంతే మొత్తాన్ని అందుకోవచ్చు. లాక్‌డౌన్ మోడ్‌లో నిర్దిష్టమైన ప్రొటెక్షన్లను బైపాస్ చేసినవారు రూ.17.52 కోట్ల మొత్తాన్ని పొందవచ్చు.

# రికార్డు స్థాయికి అమెరికా జాతీయ రుణం

**వాషింగ్టన్**

: అగ్ర రాజ్యమైన అమెరికా జాతీయ రుణం రికార్డు స్థాయిలో 37లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. కరోనా మహమ్మారి ముందు అంచనాల కంటే చాలా త్వరగా జాతీయ రుణం ఈ కొత్త మైలురాయిని దాటింది. 2020 జనవరిలో కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం వేసిన అంచనాల ప్రకారం 2030 ఆర్థిక సంవత్సరం నాటికి అమెరికా జాతీయ రుణం ఈ స్థాయికి చేరుకుంటుందని భావించారు. కానీ, కరోనా వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ మూతపడడం, దానికి తోడు, దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించేందుకు ట్రంప్, బైడెన్ ప్రభుత్వాలు భారీగా రుణాలు తీసుకోవడంతో జాతీయ రుణం ఊహించిన దానికన్నా చాలా త్వరగా పెరిగిపోయింది. ఐదేళ్లుముందుగానే అంచనాలను దాటేసింది.

## సంపాదకీయం

# ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది !

భారతదేశం 79వ స్వాతంత్య్ర దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్య్ర దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



- గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- అసెంబ్లీ, మండలితో పాటు వివిధ పార్టీల కార్యాలయాల్లో వేడుకలు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
భారతదేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శుక్రవారం వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడనుంది. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కలెక్టరేట్లలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేడుకల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఉదయం 9 గంటలకు గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. శాసనమండలిలో చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. సచివాలయంలో జరిగే వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షులు బి.మహేశ్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద జరిగే వేడుకల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. అక్కడే ఆయన జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగిస్తారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో మఖ్దూంభవన్‌లో ఆ పార్టీ నేత చాడ వెంకటరెడ్డి, టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. ఇప్పటికే జిల్లాల్లో జరిగే వేడుకలకు హాజరయ్యే మంత్రులు, అతిథులు, ప్రజా ప్రతినిధుల పేర్లను వెల్లడిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు జీవో జారీ చేసిన సంగతి తెలిసిందే. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు రాజ్‌భవన్‌లో ఎట్ హౌం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. మంత్రులు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# పాకిస్తాన్‌లో అపారమైన ఖనిజ సంపద

- దీంతో వ్యాపారంచేయాలని పాక్ తహతహ
- విదేశీ పెట్టుబడుల ఆకర్షణకుప్రత్యేక కార్యాచరణ




**ఇస్లామాబాద్ ప్రజా స్వేచ్ఛ**
ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థికంగా దివాలా తీసింది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌తో మరింతగా పతనం అయ్యింది. సింధూజలాల నిలిపివేతతో దిక్కుతోచకుండా ఉంది. కానీ రానున్న రోజుల్లో మాత్రం ఈ దేశం సూపర్ రిచ్ కానుందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఎలాగంటే దాదాపు 3 ట్రిలియన్ నుంచి 5 ట్రిలియన్ విలువైన అరుదైన ఖనిజాలు ఈ దేశంలో దాగి ఉన్నాయని భావిస్తున్నారు. ఇప్పుడు ఈ ఖనిజ సంపదను తవ్వి ప్రపంచ దేశాలతో వ్యాపారం చేయడానికి పాకిస్తాన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా, చైనా, సౌదీ అరేబియా, యూకే, టర్కీ, యూఏఈ లాంటి దేశాలు ఈ అవకాశం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పాకిస్తాన్‌లో బొగ్గు, రాగి, బంగారం, ఇనుము, క్రోమైట్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉప్పు గనులు, ఐదో అతిపెద్ద రాగి, బంగారం గనులు ఇక్కడే ఉన్నాయంటా. ఈ ఖనిజాలు బలూచిస్తాన్ భూభాగం నుంచి ఉత్తరాన ఉన్న పర్వత ప్రాంతాలు, పంజాబ్ సారవంతమైన భూములు, సింధ్ భూముల వరకు అన్ని ప్రాంతాల్లో దొరుకుతాయని చెబుతున్నారు. ఇంత సంపద ఉన్నా కూడా ఇప్పటివరకు ఈ గనులను సరిగ్గా వినియోగించలేదు. కానీ, ఇప్పుడు ఈ విషయంలో పెద్ద మార్పు రాబోతోంది. అంతర్జాతీయ పెట్టుబడులను సులభతరం చేయడానికి, ఈ గనుల నిర్వహణను ప్రాంతీయ అధికారం నుంచి కేంద్ర అధికారానికి మార్చాలని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం రాజ్యాంగ సవరణ అవసరం. దానికి సంబంధించిన చట్టం ఇప్పుడు సమీక్షలో ఉంది. ఈ మార్పు వస్తే, విదేశీ కంపెనీలకు బిడ్డింగ్, రెగ్యులేటరీ అనుమతులు, సెక్యూరిటీ క్లియరెన్స్‌లు సులభంగా జరుగుతాయి. అంటే పెట్టుబడులు వేగంగా రానున్నాయని అంచనా వేస్తున్నారు. నివేదికల ప్రకారం రాబోయే ఆరు నుంచి ఎనిమిది నెలల్లో విదేశీ కంపెనీలతో ఒప్పందాలు ఖరారు కానున్నాయి. గిల్గిట్-బల్టిస్తాన్ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం హక్కులు పొందే అవకాశం కోసం చైనా ఎదురు చూస్తోంది. చైనా ఇప్పటికే పాకిస్తాన్‌లో అనేక ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. ఉత్తర బెలూచిస్తాన్, దక్షిణ ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలో మైనింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే హక్కులు పొందవచ్చని అమెరికా భావిస్తోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా పాకిస్తాన్ ఖనిజ, ఇంధన రంగాలపై ఆసక్తి చూపారని తెలుస్తోంది. రేకో డిక్ రాగి-బంగారం గనులపై సౌదీ అరేబియా దృష్టి సారించింది. ఈ గనులు ప్రపంచంలోనే అత్యుత్తమ రాగి, బంగారం నిక్షేపాలలో ఒకటిగా పరిగణించ బడతాయి. సౌదీతో చర్చలు దాదాపు చివరి దశలో ఉన్నాయని అంటున్నారు. పాకిస్తాన్ ఇప్పుడు అమెరికా, యూకే, చైనా, సౌదీ అరేబియా, టర్కీ, యూఏఈ లాంటి దేశాల నుంచి వచ్చే పెట్టుబడిదారులతో డీల్స్ కుదుర్చుకుంటోంది. వీటి కోసం ప్రభుత్వం ఒక సులభమైన వన్-స్టాప్ సొల్యూషన్ సిస్టమ్‌ను తీసుకొస్తోంది. తద్వారా పెట్టుబడిదారులకు అన్ని అనుమతులు, సౌకర్యాలు ఒకే చోట దొరుకుతాయి. ఈ ఖనిజ సంపద పాకిస్థాన్ దేశ ఆర్థిక వ్యవస్థను మార్చగల సామర్థ్యం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ గనులు సరిగ్గా వినియోగించబడితే ఉద్యోగాలు, ఆదాయం, ఆర్థిక అభివృద్ధి వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. అప్పుడు ఏకంగా పాక్ గతి మారుతుందని, ఆర్థికంగా బలపడుతుందని అంచనా వేస్తున్నారు.

# బెనారస్ వర్సిటీలో తెలుగు ఆచార్యుడిపై హత్యాయత్నం

### కిరాయి హంతకులతో మరో తెలుగు ఆచార్యుడి కుట్ర





**న్యూఢిల్లీ,ప్రజా స్వేచ్ఛ**
వారణాసిలోని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం (బీహెచ్‌యూ)లో తెలుగు ఆచార్యుడిపై పట్టపగలే హత్యాయత్నం జరిగింది. బీహెచ్‌యూ తెలుగు విభాగం శాఖాధిపతి చల్లా శ్రీరామచంద్రమూర్తి గత నెల 28న వర్సిటీ నుంచి ఇంటికి వస్తుండగా కొంతమంది కిరాయి హంతకులు ఆయనపై ఇనుపరాడ్లతో దాడికి పాల్పడ్డారు. దాడి అనంతరం పరారీలో ఉన్న కిరాయి హంతకుల్లో ఒకడు పోలీసులకు పట్టుబడగా.. దర్యాప్తులో కీలక విషయం బయటపడింది. వర్సిటీ మాజీ తెలుగు ఆచార్యుడు బూదాటి వెంకటేశ్వర్లు ఈ కుట్ర చేశాడని యూపీ పోలీసులు తేల్చారు. ప్రస్తుత తెలుగు శాఖాధిపతిగా శ్రీరామచంద్రమూర్తిని తప్పిస్తే.. తిరిగి ఆ పదవి తానే పొందవచ్చుననే దురాలోచనతో వెంకటేశ్వర్లు ఈ హత్య కుట్రకు పాల్పడినట్టు పోలీసులు చెబుతున్నారు. ప్రధాన నిందితుడు వెంకటేశ్వర్లుతో పాటు మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామని వారణాసి పోలీసులు చెప్పారు. కిరాయి హంతకుల దాడిలో శ్రీరామచంద్రమూర్తి రెండు చేతులు విరిగిపోగా, తీవ్ర గాయాలతో దవాఖానలో చికిత్స పొందుతున్నారు.

www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

# కానిస్టేబుళ్లకు గుడ్ న్యూస్

- ఉన్నత చదువులకు అవకాశం
- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం
- డీజీపీ జితేందర్, వైస్ ఛాన్స్‌లర్ ఘంటా చక్రపాణి సంతకాలు




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి


**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
పోలీసు శాఖలో కానిస్టేబుల్ స్థాయి సిబ్బంది ఉన్నత చదువులు చదవటానికి గానూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో రాష్ట్ర పోలీసు శాఖ ఒక ఒప్పందం కుదుర్చుకున్నది. గురువారం డీజీపీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ జితేందర్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్(వీసీ) ఘంటా చక్రపాణిలు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో ఎస్సైస్సీ స్థాయిలో కానిస్టేబుల్‌గా ఉద్యోగాలలో చేరిన సిబ్బందికి ఉన్నతస్థాయి చదువులు చదవటానికిగానూ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకోవటం జరిగిందని తెలిపారు. దీని ద్వారా ఆరు సంవత్సరాల పాటు డిగ్రీ చదవటానికి గానూ కానిస్టేబుళ్లకు మంచి అవకాశం దక్కుతుందని అన్నారు. ఉన్నతస్థాయి చదువులు కానిస్టేబుళ్లలో ఆత్మస్థైర్యాన్ని పెంచటమేగాక సమాజంలో వారి ఆత్మగౌరవాన్ని మరింతగా అనుమడింపజేస్తాయని ఆయన తెలిపారు. కానిస్టేబుల్ ఉద్యోగాలలో చేరటానికి ప్రస్తుతం ఇంటర్మీడియట్ స్థాయి విద్యను అర్హతగా నిర్ణయించటం జరిగిందనీ, అంతకముందు పదో తరగతి స్థాయిలోనే కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ జరిగేదని ఆయన గుర్తు చేశారు. అలాంటి కానిస్టేబుళ్లకు తాజా ఒప్పందం వారి ఉన్నతస్థాయి చదువుల దాహాన్ని తీర్చుకోవటానికి ఎంతగానో దోహదపరుస్తుందని తెలిపారు. ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. దాదాపు 30 వేల మంది కానిస్టేబుళ్లకు ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చదవటానికి తాము చేసుకున్న ఒప్పందం ఉపయోగపడుతుందని చెప్పారు. ఇప్పటికే ఆర్మీకి చెందిన సైనికులకు ఈ అవకాశం కల్పించటం జరిగిందని ఆయన అన్నారు. తాజాగా పోలీసు శాఖకు చెందిన కానిస్టేబుళ్లకు ప్రత్యేకించి డిగ్రీ కోర్సులను కూడా రూపొందించటం జరిగిందని ఆయన తెలిపారు. ట్రైనింగ్ అదనపు డీజీ వి.వి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. కానిస్టేబుళ్లకు ఈ డిగ్రీ అవకాశం వారిలో మరింతగా పరిణితిని పెంచటానికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కుమార్తె వివాహవేడుక పాల్గొన్న లో రాగం నాగేందర్ యాదవ్



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**
శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్ట్ పులి అమృత్ గౌడ్ కుమార్తె వివాహ వేడుక మియాపూర్ డివిజన్ పరిధిలోని విశ్వనాథ్ గార్డెన్ జరిపారు. శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ సి. పి.ఎం నాయకులు చల్లా శోభన్, సీనియర్ జర్నలిస్ట్ బండి రామకృష్ణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పి ఎంపీ సంఘం అధ్యక్షులు కన్నా శ్రీనివాస్ గౌడ్, నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోపాల్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ రామన్నపేట ప్రతినిధి**
రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నోముల యాదగిరి తమ్ముడు నోముల తరుణ్ వివాహం గురువారం జరిగిన వేడుకలలో రామన్నపేట తాజా మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బొర్రంపాలెం నుంచి మల్లేపల్లి వరకు 24 గంటలు వర్క్ వేగవంతం

గంధం వెంకన్న బాబు



**గండేపల్లి ప్రతినిది -ప్రజా స్వేచ్ఛ**
గండేపల్లి సెక్షన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ గంధం వెంకన్న బాబు మాట్లాడుతూ బొర్రంపాలెం నుంచి మల్లేపల్లి వరకు 24 అవర్స్ ఎలక్ట్రికల్ విద్యుత్ వైర్లు లాగుతున్నామని ప్రజలకు అలాగే హైవే వెళ్తున్న వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులకు లేకుండా వర్క్ వేగవందంగా చేస్తున్నామని ఈ వర్క్ చేయడానికి లేబర్ లాస్ వల్ల ఏ కాంట్రాక్టర్ ముందుకు రావడం లేనందువలన శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చొరవతో ఎలక్ట్రికల్ ఎస్స్.డిఈ.ఏఈ ఎలక్ట్రికల్ సపోర్ట్ వల్ల నేను నిలబడి లాస్ వచ్చినా సరే ఈ వర్క్ చేయడానికి ముందుగా ఉన్నానని ఈ వర్క్ మూడు రోజుల్లో పూర్తి చేస్తానని అలాగే హైవే డిపార్ట్మెంట్ వాళ్ళు కూడా చాలా సహకరించడం జరిగిందని మీడియా ముఖంగా గంధం వెంకన్న బాబు తెలియజేశారు

## పటాన్చెరులో ఘనంగా స్వర్గీయ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ,రక్తదాన శిబిరం,అన్నదానం విష్ణు మరణం తీరని లోటు






**ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**
పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రథమ కుమారుడు స్వర్గీయ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను పటాన్చెరులో జిఎంఆర్ యువసేన,జివిఆర్ ఫ్రెండ్స్ ఘనంగా నిర్వహించారు పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జివిఆర్ ఫ్రెండ్స్ రక్తదానం నిర్వహించారు.అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.పట్టణంలోని ఫ్రీడమ్ పార్క్ ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్న వయసులోనే తండ్రికి తగ్గ తనయుడుగా పటాన్చెరు నియోజకవర్గ రాజకీయాల్లో, సేవా కార్యక్రమాలలో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప స్ఫూర్తి ప్రదాత విష్ణు అని కొనియాడారు పటాన్చెరు పట్టణంతోపాటు పెద్ద కంజర్ల శిరీష ఫౌండేషన్,శాంతినగర్ కాలనీ, ఆల్విన్ కాలనీలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాలలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్,సిఐ వినాయక్ రెడ్డి,గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి,గూడెం విక్రం రెడ్డి,గూడెం కుటుంబ సభ్యులు,పరమేష్ యాదవ్, భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
-41 మంది లబ్ధిదారులకు 16 లక్షల 50 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**
నియోజకవర్గ ప్రజల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు

గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన సంబంధించిన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 16,57,500 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రతి నెల లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసిలు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి**
వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారుపెద్దమందడి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన, నాగేంద్రం కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో గురువారం నిర్వహించిన పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు రామచంద్రయ్య గౌడ్ కుమార్తె వివాహానికి వనపర్తి ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారుఅనంతరం శ్రీనివాస పద్మావతి గార్డెన్స్ లో నిర్వహించిన గాల్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాలులు లో గురువారం నిర్వహించిన పోలేపల్లి ఆంజనేయులు కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగుతూ సందడి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివాహ సంబంధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## తోట నరసింహం సతీమణి తోట వాణి పుట్టినరోజు వేడుకలు

-అంగరంగ వైభవంగా జరిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**ప్రజా స్వేచ్ఛ జగ్గంపేట ప్రతినిధి**
మాజీ మంత్రివర్యులు,మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తోట నరసింహం సతీమణి, సమైక్యాంధ్ర ఉద్యమ నాయకురాలు మా అందరినీ, నాయకులను,కార్యకర్తలను ఎంతో చక్కటి చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించి అందరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకునే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ అన్నపూర్ణగా పిలవబడే తోట వాణి జన్మదిన వేడుకలు,పూలమాలలతో, బొకేలతో,సాలువాలతో కేక్ కట్ చేయించి అంగరంగ వైభవంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జరిపారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా,జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు,శ్రామిక విభాగం అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి, యువత అధ్యక్షులు నకిరెడ్డి విష్ణు చక్రవర్తి తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినడా.జి.ఆదిత్య రెడ్డి,ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్)



**ప్రజా స్వేచ్ఛ /వనపర్తి జిల్లా ప్రతినిధి**
పెబ్బేర్ మండలం జానంపేట గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి & పార్వతిల కొడుకు వివాహం హైదరాబాద్ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఇట్టి వివాహ వేడుకకు వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్.జిల్లెల.ఆదిత్య రెడ్డి, హాజరై శరత్ కుమార్ రెడ్డి దేవి మౌనిక లకు శుభాకాంక్షలు తెలిపారు.నూతన వధూవరులకు లకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్ల పాపలతో ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి విగ్నేష్, డాక్టర్ మాసిరెడ్డి,కృపాకర్ రెడ్డి, మహేష్ కుమార్ రెడ్డి,వంశీ, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

**-మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నేతలు**
**-డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు మున్సిపల్ కమిషనర్**

**ప్రజా స్వేచ్ఛ షాద్ నగర్ ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ గ్రామ ప్రజలకు త్వరలో ఒక శుభవార్త అందనుందని,గ్రామ శివారులోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు గురువారం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, పలువురు కాంగ్రెస్ నేతలు మున్సిపల్ కమిషనర్ సునీతతో కలిసి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సంపూర్ణ సహకారంతో ఈ సమస్యనుపరిష్కరించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఈ డంపింగ్ యార్డ్ కారణంగా గ్రామంలో పర్యావరణ సమస్యలు,దుర్వాసన వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు చాలా కాలంగా



ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ముఖ్యంగా సమీపంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసించాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తో నాయకులు ఈ సమస్య పరిష్కారం కోసం అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్గదర్శనంలో త్వరలోనే డంపింగ్ యార్డ్‌ను తరలించి, సోలిపూర్ గ్రామ ప్రజలకు ఊరట కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై వారు ఆరా తీశారు.ఈ పరిశీలనలో సీనియర్ నాయకులు రఘు నాయక్,అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం,సర్వర్ పాషా,గోపాల్ నాయక్,అనిల్, జంగారి రవి,ఇస్తాక్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చొరవ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ ఆదిత్య ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్పొరేట్ కార్యాలయం ప్రారంభోత్సవం





**ప్రజా స్వేచ్ఛ ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి**
శ్రీ ఆదిత్య ఇన్ ఫ్రా డౌలపర్స్,శ్రీ వసంత్ విహార్ ఆధ్వర్యంలో సామాన్యులకుఅందుబాటులో ఉండే విధంగా డి టి సీ పీ అనుమతి పొందిన ఫ్లాట్లు ఉన్నాయని సంస్థ నిర్వాహకులు తెలిపారు సంస్థ యొక్క కార్పొరేట్ కార్యాలయం ను గురువారం గాయత్రి నగర్ లో ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా లోని వంగూర్,యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దగ్గరలో తెలంగాణ రాష్ట్రం లో శరవేగంగా అభివృద్ధి అవుతున్న ప్రాంతమని తెలిపారు.ఈ కార్యాలయంలో సంస్థ నిర్వాహకులు ముడావత్ సరియా నాయక్ మార్కెటింగ్ డైరెక్టర్,భనావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాద బాధితున్ని చూసి చలించి ఏరియా హాస్పిటల్ కి తరలించే విధంగా కృషి

**-డాక్టర్.జిల్లెల.ఆదిత్య రెడ్డి ఏఐపిసి నేషనల్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్**



**ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి**
వనపర్తి నియోజకవర్గంలో బుధవారం రోజు పలు శుభకార్యాలకు హాజరై తిరిగి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో నాగవరం తాండ దగ్గర, వాహనదారునికి బైక్ ప్రమాదానికి గురి కావడంతో గాయాలు తగిలాయి. ప్రమాదం చూసి చలించిపోయిన వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు,ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, మానవ దృక్పథంతో వెంటనే క్షతగాత్రుని పరిశీలించి తన సొంత చరవాణితో అంబులెన్స్ కు సమాచారం తెలిపి వనపర్తి ఏరియా హాస్పిటల్ కి పంపడం జరిగింది తన ముఖ్య అనుచరులకు సమాచారం తెలిపి క్షతగాత్రుని వివరాలు తెలుసుకొని వారి కుటుంబానికి సమాచారం ఇవ్వమని, అతనికి మెరుగైన వైద్యం అందే విధంగా చూడాలని సూచించారు.డాక్టర్లతో మాట్లాడి క్షతగాత్రుని ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుంటూ మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి.

**-ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి**



**ప్రజా స్వేచ్ఛ**
**ఆగస్టు 14 వలిగొండ (ప్రతినిధి)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని. ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు గురువారం మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం.రెడ్ల రేపాక గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు నిరుపేదలు సైతం సంతోషంగా సొంత ఇంటిలో సౌకర్యవంతంగా నివసించేందుకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఇంకా నిర్మాణం ప్రారంభించని ఇండ్లు ఎన్ని ఉన్నాయని పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు ప్రతి సోమవారం బేస్మెంట్ లెవెల్ పూర్తయిన లబ్ధిదారులకు లక్ష రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు

## ఎఫ్ఎంజిఇ ఎగ్జామ్ లో మెరిసిన పులిమామిడి గ్రామానికి చెందిన నెల్లూరు దివ్య



**ప్రజా స్వేచ్ఛ**
**మెదక్ జిల్లా ప్రతినిధి (రాము)**
మెదక్ జిల్లా చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన నెల్లూరు దివ్య అనే యువతి ఎఫ్ ఎం జి ఇ పరీక్షలో అసాధారణ ప్రతిభ కనబరిచిఉత్తీర్ణురాలయింది. గ్రామానికి చెందిన నెల్లూరు దివ్య 2024 లో హుస్నై కిస్తాన్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసుకొని వచ్చి , ఈ సంవత్సరం జూలై 26 న ఎఫ్ ఎం జి ఇ ఎగ్జామ్ రాయాగా13 ఆగస్టున ఫలితాలు వెలుపడ్డాయి ఎఫ్ఎంజి ఈ ఆల్ ఇండియా పరీక్షను 37 వేల మంది స్టూడెంట్స్ రాయగా 7000 మంది స్టూడెంట్స్ పాస్ అయినట్లు తెలిపారు. అందులో ఒకరు చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన స్టూడెంట్ నెల్లూరు దివ్య ఉత్తీర్ణురాలు అవడం పట్ల దివ్య తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు సైతం అభినందనలతో ముంచెత్తారు.

# ప్రొద్దుటూరు మూసీ వంతెనపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి


**సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి**



**ప్రజా స్వేచ్ఛ వలిగొండ (ప్రతినిధి)**
మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామం నుండి వర్కట్పల్లి గ్రామానికి వెళ్లే మూసి వంతెనపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు గురువారం ప్రొద్దుటూరు గ్రామంలో మూసి వంతెనపై ఉధృతంగా ప్రవహిస్తున్న నీటి వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వాలు,పాలకులు మారిన ప్రొద్దుటూరు మూసీ నదిపై బ్రిడ్జిని నిర్మాణం చేపట్టలేకపోయారని దీంతో ఈ మూసి నదిపై నుండి గ్రామంలోని అనేకమంది నిరుద్యోగులు చౌటుప్పల్ ప్రాంతంలో పరిశ్రమల్లో పని చేసేవారు ప్రతిరోజు ప్రయాణం చేస్తుంటారని అన్నారు మూసి పక్కన గల పంట పొలాలకు నిత్యం రాకపోకలు కొనసాగించడానికి వెళ్తుంటారని వారితోపాటు చౌటుప్పల్ మరియు పోచంపల్లి ప్రాంతాల్లో వివిధ పనుల నిమిత్తం వెళ్లే అనేకమంది ప్రయాణికులు అకాల వర్షాలు వచ్చినప్పుడు మూసిపై నుండి నీరు ఉధృతంగా ప్రవహించి రాకపోకలు కొనసాగించడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆ సమయంలో వారు వలిగొండ మీదుగా సుమారు 25-నుండి 30 కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సి వస్తుందని వెంటనే ఈ మూసి వంతెనపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు గతంలో అనేక ప్రభుత్వాలు, పాలకులు అధికారాన్ని చేపట్టిన నూతన హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేపట్టలేకపోయారని ప్రస్తుత ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.ఎదుల్లగూడెం రైల్వే బ్రిడ్జి భారీ వర్షాలు వచ్చినప్పుడు పూర్తిగా నిండిపోయి ప్రయాణికులు ఆ మార్గం ద్వారా ప్రయాణించడానికి తీవ్రమైన ఇబ్బంది జరుగుతుందని అండర్పాస్ నిర్మాణం చేపట్టిన మార్గం సక్రమంగా లేకపోవడంతో ఏదుల్లగూడెం పొద్దుటూరు గ్రామాలకు వెళ్లడానికి తీవ్రమైన ఇబ్బందులు జరుగుతున్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించాలని మార్గాన్ని ప్రయాణికులకు అనుకూలంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,మాజీ సర్పంచ్ ఏలే కృష్ణ, శాఖ కార్యదర్శి వలస లింగం,నాయకులు పలుసం బాలయ్య,బత్తుల నరసింహ, భూమి బాలశంకర్,బొడ్డు శంకర్, పెద్ద బోయిన భీమరాజు, దండు వేణు, ధనుంజయ, నరసింహ,ముత్తయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గురుకులంలో విద్య

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత కుమారి**



**ప్రజా స్వేచ్ఛ జగ్గంపేట ప్రతినిధి**
కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత కుమారి విలేకరుల మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆడపిల్లకు మాత్రమేనని ఈ గురుకుల పాఠశాలలో మొత్తం 640 విద్యార్థినిలు ఉంటారని ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు ఇందులో చదువుకోవచ్చని ఆమె అన్నారు అలాగే ప్రతి సబ్జెక్టుకు ఒక టీచరు ఉన్నారన్నారు ఈ పాఠశాలలో ప్రభుత్వం అనేక రకమైన సదుపాయాలు కల్పించిందని ఆమె తెలిపారు పి ఎం సి పథకం ద్వారా కెమిస్ట్రీ ల్యాబ్ కట్టడం జరిగిందని ఈ కెమిస్ట్రీ ల్యాబ్ లో పిల్లలు కూర్చుని ప్రయోగాలు చేసుకోవచ్చని ఆమె అన్నారు అలాగే పెద్దాపురం లలిత రైస్ మిల్ వారి ఆర్థిక సహాయంతో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందనిదీని ద్వారా విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీరు అందించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు రక్షణ కొరకు పాఠశాల మెయిన్ గేట్ దగ్గర ఉదయం రాత్రి ఇద్దరు సెక్యూరిటీ ఉంటారన్నారు అలాగే పిల్లలకు స్టడీ క్లాసులు అన్ని సభ్యులకు క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. చదువులో వీక్ గా ఉన్న విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పై ప్రతిరోజు విద్యార్థుల ఆరోగ్య గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుంటామని హెల్త్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పాఠశాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామన్నారుపాఠశాల క్లీనింగ్ విషయంలో అన్ని పరిశుభ్రంగా ఉంచుతామని తెలిపారు.విద్యార్థులను చూడడానికి నెలలో రెండవ ఆదివారం పేరెంట్స్ మీటింగ్ ఉంటుందని అప్పుడే రావాలని ఇది తల్లిదండ్రులు గమనించాలని ఆమె అన్నారు ఒకవేళ విద్యార్థులకు ఏదైనా అనారోగ్య సమస్య వస్తే మేమే ఫోన్ చేసి తల్లిదండ్రులకు సమాచారం ఇస్తామన్నారు.

ఈ సంవత్సరం విద్యార్థులు జాయిన్ అవ్వడానికి కొన్ని సీట్లు మిగిలి ఉన్నాయని ఐదో తరగతి 26 సీట్లు ఖాళీ ఉన్నాయి జూనియర్ ఇంటర్ ఎంపీసీ లో 14 సీట్లు ఖాళీగా ఉన్నాయని అలాగే పదో తరగతి లో కూడా జాయిన్ చేసుకోమని పైనుంచి పై అధికారులు తెలియజేశారని ఆమె తెలిపారు ఈ విధంగా ప్రత్యేక ప్రణాళికతో ఈ పాఠశాలను ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి విద్యార్థినికి విద్యను అందిస్తున్నామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ క్లారిస్ కుమారి పాల్గొన్నారు.

# బిజినెస్

## ఏఐ ఎఫెక్ట్.. ఒరాకిల్‌లో ఉద్యోగాల కోత..!




ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే టీసీఎస్, మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా వంటి పలు దిగ్గజ ఐటీ సంస్థలు పెద్ద మొత్తంలో ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే.తాజాగా అమెరికాకు చెందిన ప్రముఖ దిగ్గజ సాఫ్ట్‌వేర్ సంస్థ ఒరాకిల్ ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. తన క్లౌడ్ విభాగంలో ఉన్నత స్థాయి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని తొలగింపులు చేపట్టినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఏఐకి పెద్ద పీట వేస్తూ.. 500 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుకునేందుకు వీలుగా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, ఎంత మంది ఉద్యోగులపై లేఆఫ్స్ ప్రభావం పడిందన్న విషయంపై మాత్రం క్లారిటీ లేదు. కాగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ వంటి క్లౌడ్, డేటా సెంటర్ల దిగ్గజాలు ఏఐ మోడల్స్‌పై ఆధారపడటానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నాయి. ఈ క్రమంలో పెరుగుతున్న నిర్వహణ వ్యవయాలను నియంత్రించేందుకు వీలుగా ఉద్యోగుల తొలగింపు చేపడుతున్నాయి. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది దాదాపు 15 వేల మందిని తొలగించింది. ఇక అమెజాన్ 2022 నుంచి ఇప్పటి వరకూ 27 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. రానున్న రోజుల్లో మరింత మందిని తొలగించేందుకు అమెజాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. రేపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలాస్కాలో సమావేశం కానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మార్కెట్లు మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. క్రితం సెషన్‌లో పోలిస్తే సెన్సెక్స్ 80,625.28 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలయ్యాయి. ఇంట్రాడేలో 80,489.86 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 80,751.18 పాయింట్లకు చేరింది. చివరకు 57.75 పాయింట్ల లాభంతో 80,597.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 11.95 పాయింట్ల లాభంతో 24,631.30 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం పతనం కాగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం తగ్గింది. ఈ వారంలో బీఎస్ఈ సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కొక్కటి ఆరు వారాల వరుస నష్టాలను చవిచూశాయి.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్టాక్ మార్కెట్లు మూతపడనున్నాయి. మళ్లీ సోమవారం యథావిధిగా కొనసాగనున్నాయి. విప్రో, ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్ నిఫ్టీలో లాభపడ్డాయి. టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, హీరో మోటోకార్ప్, భారత్ ఎలక్ట్రానిక్స్ తదితర షేర్లు నష్టపోయాయి. మెటల్, చమురు, గ్యాస్ సూచీలు ఒక్కొక్కటి ఒక శాతం, రియాల్టీ, ఎఫ్ఎంసీజీ ఒక్కొక్కటి 0.5శాతం తగ్గాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీరంగాల షేర్లు ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు దాదాపు 10 శాతం పెరిగాయి. జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ షేర్లు 2.5శాతం పెరిగాయి. వెర్సెంట్ గ్రూప్‌లో 75 శాతం వాటాను కొనుగోలు చేసిన తర్వాత ఇన్ఫోసిస్ లాభపడింది. జూన్ త్రైమాసికంలో బలమైన ఆదాయాలపై ఎండ్యూరెన్స్ టెక్నాలజీస్ షేర్లు 3శాతం జెరిగాయి. ముత్తూట్ ఫైనాన్స్, క్రాఫ్ట్‌మన్ ఆటోమేషన్, విశాల్ మెగా మార్ట్, ఎటర్నల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, అనుపమ్ రసాయన్, ఢిల్లీవరీ, ఎంఅండ్ఎం, అపోలో హాస్పిటల్స్, హ్యుందాయ్ మోటార్, సాయి లైఫ్ సైన్సెస్, టీవీఎస్ మోటార్, ఫోర్టిస్ హెల్త్‌కేర్ వంటి వంద కంటే ఎక్కువ స్టాక్‌లు బీఎస్ఈలో 52వారాల గరిష్టాన్ని తాకాయి.

## భారీగా మినిమమ్ బ్యాలెన్స్‌ను పెంచేసిన హెచ్‌డీఎఫ్‌సీ..!


ఇటీవల ఐసీఐసీఐ బ్యాంక్ భారీగా అకౌంట్ మినిమమ్ బ్యాలెన్స్ లిమిట్‌ను భారీగా పెంచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సైతం అదే బాటలో నడుస్తున్నది. కొత్తగా తీయనున్న సేవింగ్ అకౌంట్ల కనీస బ్యాలెన్స్ పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఆగస్టు ఒకటి నుంచి తెరిచిన ఖాతాలకు ఈ రూల్ వస్తుందని పేర్కొంది. బ్యాంక్ నిర్ణయం నేపథ్యంలో ఆగస్టు ఒకటి తర్వాత సేవింగ్ అకౌంట్ తెరిచిన ఖాతాదారులందరూ తప్పనిసరిగా నెలవారీ మినిమమ్ బ్యాలెన్స్‌ను రూ.25వేలు నిర్వహించాల్సి ఉంటుంది. ఖాతాలో తక్కువగా ఉంటే.. జరిమానా విధించనున్నది.గతంలో బ్యాంకు కనీస మినిమమ్ బ్యాలెన్స్ పరిమితి రూ.10వేలుగా ఉండేది. ఈ కొత్త నిబంధనలను అన్ని ప్రధాన మెట్రో నగరాలు, పట్టణాల్లో అమలు చేస్తున్నది. గతంలో తీసిన ఖాతాలపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది. ఇంతకు ముందు ఐసీఐసీఐ బ్యాంక్ కనీస బ్యాలెన్స్ పరిమితిని రూ.10వేల నుంచి రూ.50వేలకు పెంచిన




విషయం తెలిసిందే. అయితే, వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్‌కు వెనక్కి తగ్గింది. పరిమితిని రూ.15వేలకు తగ్గించింది. మరో వైపు తక్షణ చెల్లింపు సర్వీస్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 25వేల కంటే ఎక్కువగా డబ్బులు బదిలీ చేస్తే ఫీజులు వసూలు చేయాలని ఎస్‌బీఐ నిర్ణయించింది. ఆగస్టు 15 నుంచి ఈ నిబంధన అమలులోకి రానున్నది. ప్రస్తుతం రూ.25వేల నుంచి రూ.లక్షల వరకు పంపితే రూ.2 వసూలు చేస్తుండగా.. రూ.2లక్షల వరకు పంపితే రూ.6.. రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు ట్రాన్స్‌ఫర్ చేస్తే రూ.10(జీఎస్టీ అదనం)గా వసూలు చేస్తున్నది.

## పొలార్డ్ వారసుడిగా పూరన్.. సారథిగా మెప్పిస్తాడా..?

ఫ్రాంచైజీ క్రికెట్‌లో సిక్సర్ల మోత మోగించే నికోలస్ పూరన్ ఈసారి కెప్టెన్‌గా బరిలోకి దిగనున్నాడు. రేపటి నుంచి సొంతగడ్డపై ప్రారంభం కానున్న కరీబియన్ లీగ్‌లో ఈ చిచ్చరపిడుగు ట్రిన్‌బగో నైట్ రైడర్స్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. వెస్టిండీస్ దిగ్గజం కీరన్ పొలార్డ్ వారసుడిగా పూరన్‌ను ప్రకటిస్తూ ఫ్రాంచైజీ గురువారం వెల్లడించింది. ఈ సీజన్‌లో ట్రిన్‌బగోకు హెడ్‌కోచ్‌గా మాజీ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో సేవలందించనున్నాడు.తనకు ట్రిన్‌బగో నైట్ రైడర్స్ కెప్టెన్సీ ఇవ్వడంపై పూరన్ సంతోషం వ్యక్తం చేశాడు. నాయకుడిగా ఉండడం ట్రిన్‌బగో నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిధ్య వహించడం అనేది చాలా గొప్ప విషయం. ఈ ఫ్రాంచైజీ సారథిగా ఎంపికవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. ఆటగాడిగా, కెప్టన్‌గా నా అత్యుత్తమ ప్రదర్శన చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. బ్రావో, పొలార్డ్ వారసత్వాన్ని కొనసాగించడం నిజంగా పెద్ద బాధ్యత.జట్టులో పొలార్డ్, నరైన్, రస్సెల్ వంటి



స్టార్లు ఉండడంతో నా పని తేలికవనుంది అని ఈ లెఫ్ట్ హ్యాండర్ వెల్లడించాడు. ఆగస్టు 15 నుంచి కరీబియన్ ప్రీమియర్ లీగ్ షురూ కానుంది. టిన్‌బగో జట్టు ఆగస్టు 17న సెయింట్ కిట్స్ నెవిస్ పేట్రియాట్స్‌తో తలపడనుంది. టీ20లు అంటేనే పూనకం వచ్చినట్టు చెలరేగే పూరన్ సీపీఎల్‌లో ఇప్పటివరకూ 152.27 స్ట్రయిక్ రేటుతో 2,447 రన్స్ బాదాడు. పీఎల్ 18వ సీజన్లో మెరుపు బ్యాటింగ్‌తో అలరించిన ఈ విధ్వంసక హిట్టర్ ఈసారి ట్రిన్‌బగోకు టైటిల్ అందిస్తాడా? లేదా? అనేది చూడాలి.

# స్పోర్ట్స్

## నా ప్రియశిష్యుడు.. నేను కోచింగ్ ఇచ్చిన అత్యుత్తమ ఆటగాడు అతడే..!





భారత క్రికెట్‌లో తొలి వరల్డ్ కప్ హీరో అయిన రవి శాస్త్రి ఆపై కోచ్‌గా చెరగని ముద్ర వేశాడు. తన మార్గనిర్దేశనంలో జట్టును నంబర్ 1గా నిలిపాడీ వెటరన్ ప్లేయర్. ప్రస్తుతం కామెంటేటర్‌గా అభిమానులను రంజింపజేస్తున్న శాస్త్రి తన దగ్గర కోచింగ్ తీసుకున్న వాళ్లలో అత్యుత్తమ ఆటగాడి పేరును వెల్లడించాడు. అతడు ఎవరో కాదు.. విరాట్ కోహ్లీ. పరస్పర అవగాహనతో అద్భుతమైన ఫలితాలు రాబట్టిన వీరిద్దరిది నాలుగేళ్ల సావాసం. ఇంతకూ రవి శాస్త్రి రన్ మెషీన్ విరాట్‌నే ఎందుకు తన బెస్ట్ ఛాయిస్‌గా ఎంచుకున్నాడో తెలుసా..?'నేను జాతీయ జట్టుక కోచ్‌గా పనిచేసిన రోజుల్లో కోహ్లీ అసాధారణంగా కనిపించేవాడు. మైదానంలో చిరుతలా కదిలే అతడు ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించాలనుకుంటాడు. ముఖాముఖి ఎదురుపడినా ఏమాత్రం వెనక్కి తగ్గడు. మెరుగైన ప్రదర్శన చేసేందుకు చాలా కష్టపడతాడు. కానీ, చాలా చక్కని షాట్లతో అలరిస్తాడు' అని స్కై స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్లో శాస్త్రి తన డియరెస్ట్ ప్లేయర్ కోహ్లీపై ప్రశంసలు కురిపించాడు.'కెప్టెన్‌గా విరాట్ గొప్పగా రాణించడంలో రవి శాస్త్రి పాత్ర చాలానే ఉంది. అతడి సలహాలు, సూచనలతో ఆటగాడిగా, సారథిగా కోహ్లీ ఎదురులేని శక్తిగా అవతరించాడు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. 'కోహ్లీ అద్భుతమైన ప్లేయర్. మేమిద్దరం ఐదేళ్లలో జట్టును టెస్టుల్లో నంబర్ 1గా నిలిపాం. బ్యాటర్‌గా విరాట్ సాధించిన ఘనతలు చాలానే. ముఖ్యంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ పర్యటనలో విరాట్ ఆడిన తీరు.. ముందుండి జట్టును నడింపించిన విధానం వర్ణణాతీతం. అందుకే.. నేను కోచింగ్ ఇచ్చిన వాళ్లలో అత్యుత్తమ ఆటగాడిగా కోహ్లని ఎంపిక చేశాను. కెప్టెన్సీకి అవసరమైన అన్ని లక్షణాలు ఉన్నందునే ధోనీ వారసుడిగా విరాట్‌కు పగ్గాలు అప్పగించాలని నేను సూచించాను' అని శాస్త్రి వెల్లడించాడు. 2017 నుంచి 2021 వరకూ ఈ మాజీ ప్లేయర్ భారత జట్టుకు హెడ్‌కోచ్‌గా సేవలందించాడు.

## హద్దు మీరితే అంతేగా.. సఫారీ ఆల్‌రౌండర్‌కు షాకిచ్చిన ఐసీసీ..!

మైదానంలో హద్దు మీరి.. అపై అంతర్జాతీయ క్రికెట్ మండలి ఆగ్రహానికి గురయ్యే క్రికెటర్ల సంఖ్య ఈమధ్య ఎక్కువవుతోంది. ప్రత్యర్థి ఆటగాళ్ల పట్ల దురుసుగా ప్రవర్తించడం లేదంటే వికెట్ తీశాక కవ్వించేలా సంబురాలు చేసుకోవడం ద్వారా చిక్కుల్లో పడుతున్నారు ఆటగాళ్లు. తాజాగా దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ కార్బిన్ బాస్చ్ కూడా రిఫరీ, ఐసీసీ కోపానికి బలయ్యాడు. ఆస్ట్రేలియా బ్యాటర్‌ను ఔట్ చేశాక దురుసుగా సెండాఫ్ ఇవ్వడంతో అతడికి ఒక డీ మెరిట్ పాయింట్ విధించింది ఐసీసీ.కంగారూ గడ్డపై జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా సిరీస్ సమం చేసింది. మంగళవారం జరిగిన రెండో టీ20లో డెవాల్డ్ బ్రెవిస్ సూపర్ సెంచరీతో భారీ స్కోర్ చేసిన సఫారీ టీమ్.. తదుపరి ప్రత్యర్థిపై 53 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఈ మ్యాచ్ 17వ ఓవర్లో ఆసీస్ లోయర్ ఆర్డర్ బ్యాటర్ డ్వారుషీని ఔట్ చేసిన తర్వాత చేత్తో పెవిలియన్ దారి చూపిస్తూ అవేశంగా సంబురాలు






చేసుకున్నాడు బాస్చ్. అంతేకాదు అతడు అసభ్యకరంగా కొన్ని మాటలు కూడా అనడం వీడియోలో రికార్డు అయింది. సఫారీ పేసర్ తీరును తప్పుబట్టిన రిఫరీ ఐసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశాడు.మ్యాచ్ అనంతరం విచారణ సందర్భంగా బాస్చ్ తన నేరాన్ని అంగీకరించాడు. దాంతో, ఐసీసీ నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం అతడిక ఒక డీమెరిట్ పాయింట్‌తో సరిపుచ్చింది. మొదట బ్రెవిస్ శతకంతో జట్టుకు కొండంత స్కోర్ అందించగా.. 20 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన బాస్చ్ సఫారీ విజయంలో కీలకమయ్యాడు. యువ పేసర్ క్వెనా మఫాకా సైతం మూడేసీ వికెట్లతో ఆసీస్ పతనంలో భాగమయ్యాడు.

# కెరీర్‌లో సక్సెస్ అవ్వాలి అంటే గ్లామర్ షో తప్పదంటున్న చిట్టి..

## నెట్టింట రచ్చ చేస్తున్న ఫరియా పిక్స్

జాతిరత్నాలు సినిమాతో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ ఫరియా అబ్దుల్లా. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ, తరువాత అదే జోరు కంటిన్యూ చేయలేకపోయారు.వరుసగా హీరోయిన్ ఛాన్స్‌లు రాకపోవటంతో గెస్ట్ రోల్స్, స్పెషల్ సాంగ్స్‌తో సరిపెట్టుకుంటున్నారు. సిల్వర్ స్క్రీన్ మీద సరైన బ్రేక్ రాకపోవటంతో సోషల్ మీడియాలో స్పీడు పెంచారు ఫరియా.గ్లామరస్ ఫోటోషూట్స్‌తో సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు. హాట్‌నెస్ ఓవర్‌లోడెడ్ అన్నట్టుగా అల్ట్రా గ్లామర్ పిక్స్ షేర్ చేసిన ఈ బ్యూటీ తరువాత ఆ ఫోటో షూట్ బీటీఎస్ వీడియోను కూడా తన సోషల్ మీడియా పేజ్‌లో పోస్ట్ చేశారు.ప్రజెంట్ ఫరియా ఫోటోషూట్ మేకింగ్ వీడియో టాప్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ గ్లామర్ షో ఫరియా కెరీర్‌కు హెల్ప్ అవుతుందన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పటి వరకు ఈ బ్యూటీని చిట్టిగానే చూసిన మేకర్స్... ఇప్పుడు గ్లామరస్ రోల్స్‌కు కూడా కన్సిడర్ చేసే ఛాన్స్ కనిపిస్తోంది.ప్రజెంట్ ఒక్క తమిళ సినిమా మాత్రమే చేస్తున్న ఫరియా... త్వరలో టాలీవుడ్ స్క్రీన్ మీద బిజీ అవ్వాలనుకుంటున్నారు. అందుకే తన ఇమేజ్‌ను మార్చుకునేందుకు గట్టిగానే కష్టపడుతున్నారు. మరి ఈ ప్రయత్నాలు ఎంత వరకు వర్కవుట్ అవుతాయో చూడాలి.






# యువతను ఆకట్టుకునేలా 'ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు'


మాహిష్మతి ప్రొడక్షన్స్ పతాకంపై తోట రామకృష్ణ దర్శక నిర్మాతగా రూపొందిస్తున్న చిత్రం ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు. ఈ చిత్రంలో సిద్ధార్థ్ మీనన్, దిలీప్ హీరోలుగా నటిస్తుండగా.. రాశి సింగ్ హీరోయిన్‌గా నటిస్తుంది. కాలేజ్ నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథ యువతను ఆకట్టుకునేలా ఉంటుందని చిత్ర బృందం తెలియజేసింది. ఈ చిత్రంలో రఘుబాబు, కశిరెడ్డి రాజ్‌కుమార్, వీర శంకర్, గౌతం రాజు, రాకెట్ రాఘవ, గుండు సుదర్శన్, రవితేజ, రజిత వంటి ప్రముఖ నటులు ముఖ్య పాత్రలు పోషించారు. సినిమా చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన లభించింది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు మోహిత్ రహమానియాక్ స్వరాలు అందిస్తున్నారు. ఆస్కార్ విజేత చంద్రబోస్, సుద్దాల అశోక్ తేజ, భాస్కరభట్ల వంటి ప్రముఖ గీత రచయితలు పాటలు రాశారు. శ్రీనివాసరాజు సినిమాటోగ్రఫీ, గన్ ఎడిటింగ్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. శరత్ వర్మ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. పీఆర్‌ఓలు గణేష్, కుమార్.

# బ్లాక్ డ్రెస్‌లో కిక్కిచ్చిన ఇస్మార్ట్ బ్యూటీ..

## డ్యాన్స్‌తోను ఇరగదీసిందిగా..!



తెలుగు ఇండస్ట్రీలో తనదైన అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకున్న నభా నటేష్ ప్రస్తుతం మళ్లీ హీరోయిన్‌గా బిజీ అవ్వాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. 2018లో సుధీర్ బాబు సరసన నటించిన 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన నభా, ఆ సినిమాతో ఆశించినంత గుర్తింపు పొందలేకపోయినా 'ఇస్మార్ట్ శంకర్' ద్వారా తెలుగులో స్టార్‌డమ్ దక్కించుకుంది. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ మాస్ ఎంటర్టైనర్‌లో నభా గ్లామర్ షోతో పాటు నటనలోనూ మెరిసింది. ఆ తర్వాత 'డిస్కో రాజా', 'అడుగో', 'సోలో బ్రతుకే సో బెటర్', 'అల్లుడు అదుర్స్', 'మ్యాస్ట్రో' వంటి సినిమాల్లో నటించినా అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి.ఈ సమయంలోనే ఈ అమ్మడు రోడ్డు ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ చెప్పాల్సి వచ్చింది. అయితే ఇప్పుడామె పూర్తిగా కోలుకొని మళ్లీ కెరీర్‌ను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పుడు నిఖిల్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తోంది. కానీ ప్రస్తుతం ఆ సినిమా తప్ప నభా చేతిలో కొత్త ప్రాజెక్ట్ లేదు. ఇటీవల నభా తన యాక్సిడెంట్, ఫిట్‌నెస్ జర్నీ గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది. "యాక్సిడెంట్ తర్వాత వర్కౌట్స్ చేయడం నా జీవితంలో ఒక భాగంగా మారిపోయింది. ఆ సమయంలోనే నా శరీరంపై మరింత అవగాహన పెరిగింది. మొబిలిటీ ఎక్సర్సైజ్‌లు, స్విమ్మింగ్, డ్యాన్సింగ్‌లో చాలా ఎంజాయ్ చేస్తున్నాను. యాక్సిడెంట్‌కి ముందు హీరోయిన్‌ని కాబట్టి ఏదోలా వర్కౌట్స్ చేసేదాన్ని. కానీ ఇప్పుడు ఆరోగ్యం, ఫిట్‌నెస్ పట్ల నా ఆలోచన పూర్తిగా మారిపోయింది" అని తెలిపింది.ఇప్పటికే సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫొటోషూట్‌లతో రచ్చ చేస్తున్న నభా, మళ్లీ దర్శక నిర్మాతల దృష్టిలో పడేందుకు తీవ్రంగా కష్టపడుతోందనే చెప్పాలి. తాజాగా నభా నటేష్ తన ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసింది. ఇందులో బ్లాక్ డ్రెస్ ధరించి కేక పెట్టించే విధంగా కనిపించి అలరించింది. మళ్లీ ఈ వీడియోని రీ పోస్ట్ చేశాను.. ఎందుకంటే ఈ రోజు కూలీ డే అంటూ కామెంట్ పెట్టింది. వీడియోలో నభా తన లుక్‌తోనే కాకుండా డ్యాన్స్‌తోను మైమరిపించింది అని చెప్పాలి.





# తేజ సజ్జా మిరాయి సినిమాకు సూపర్ క్రేజ్..

## హిందీలో రిలీజ్ చేస్తుందెవరో తెలుసా..?

హనుమాన్ ఫేం తేజ సజ్జా సిల్వర్ స్క్రీన్‌పై మరోసారి మ్యాజిక్ చేసేందుకు మిరాయి సినిమాతో రాబోతున్నాడని తెలిసిందే. ఈ పాన్ ఇండియా అడ్వెంచరస్ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు.ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్న నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ షురూ అయ్యాయి.ఈ చిత్రాన్ని తెలుగు, హిందీతోపాటు పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. కాగా ఈ మూవీకి సంబంధించి మేకర్స్ ఆసక్తికర అప్‌డేట్ అందించారు. మిరాయిని హిందీలో ఎవరు విడుదల చేస్తున్నారో తెలుసా..? పాపులర్ బీటౌన్ ప్రొడక్షన్ హౌజ్ కరణ్ జోహార్ కంపెనీ ధర్మ ప్రొడక్షన్స్ హిందీలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో సినిమాపై క్రేజ్ మరింత పెరగడమే కాదు.. థియేటర్ల సంఖ్య కూడా భారీగానే పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్టు తెలిసిపోతుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ జెట్ స్పీడ్‌లో ప్రమోషన్స్ కొనసాగిస్తున్నారు. ప్రత్యేకంగా ఉత్తరాదిన ప్రమోషన్స్ జోరుగా కొనసాగుతున్నాయి.మిరాయి చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని వస్తున్న వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

# మహేష్-రాజమౌళి సినిమాలో సరికొత్త టెక్నాలజీ.?




దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. SSMB29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ - రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ని ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. గ్లోబ్ ట్రాటర్‌ని పరిచయం చేయబోతున్నట్లు తెలిపింది. అయితే ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఒక సాలిడ్ వార్త ప్రస్తుతం వైరల్‌గా మారింది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492